ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 312

పేజీలు : 5 వెల రూ. 2/-

మంగళవారం
17 మార్చి 2026

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

ద్విచక్ర వాహనదారులకు
## ఉచితంగా 300 హెల్మెట్లను పంపిణీ..



2 లో

### మీడియాతో చిట్‌చాట్‌లు వద్దు..

# సభ్యులంతా సభకు రావాల్సిందే: రేవంత్‌రెడ్డి



2 లో

కృష్ణా, గోదావరి జలాల్లో
## తెలంగాణకు తీవ్ర అన్యాయం..
- చోద్యం చూస్తున్న కాంగ్రెస్ సర్కార్
- మాజీ మంత్రి హరీష్‌రావు

2 లో



## కాంగ్రెస్‌కు దూరమవుతున్న జీవన్ రెడ్డి..
ఇంటి సమీపంలోని ఫ్లెక్సీల తొలగింపుతో సంకేతాలు..!



2 లో

# గృహావసరాలకు సరిపడా ఎల్పీజీ గ్యాస్..

## పెట్రోల్, డీజిల్‌కూ కొరత లేదు : కేంద్రం ప్రకటన..



ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిందని, త్వరలోనే గ్యాస్ సిలిండర్ ధర రూ.2,000 దాటుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. ఈ ప్రచారానికి తెరదించేందుకు కేంద్రం (ఖఅఆశీఅ +శీజ్) కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌లు అందుబాటులో ఉన్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది.

అదేవిధంగా పెట్రోల్, డీజిల్ కూడా తగినంతగా అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టంచేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హార్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని వెల్లడించింది.

యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆగిపోయిన అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని కేంద్రం తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని పేర్కొంది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని తెలియజేసింది.

# కాంగ్రెస్‌కు దూరమవుతున్న జీవన్ రెడ్డి..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
జగిత్యాల కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. కొన్ని రోజులుగా అసంతృప్తితో రగిలిపోతున్న సీనియర్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీని వీడే ఆలోచనతో ఉన్నట్టు సమాచారం. తనను కాదని ఈమధ్యే పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో చిన్నబుచ్చుకున్నారు. కొత్తవారికి పెద్దపీట వేసి.. పాతవారిని అవమానపరుస్తున్నారని పలుమార్లు ఆవేదన వ్యక్తం చేసిన జీవన్ రెడ్డి కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలకు బలం చేకూర్చేలా సోమవారం ఆయన ఇంటికి సమీపంలోని కాంగ్రెస్ ఫ్లెక్సీలను అభిమానులు తొలగించారు.
కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తున్న జీవన్ రెడ్డి తాడోపేడో తేల్చుకోవాలని భావిస్తున్నారు. సీనియర్ నాయకుడైన తనకు సముచిత ప్రాధాన్యం లభించకపోవడంతో పలుమార్లు రేవంత్ సర్కార్‌పై మండిపడిన ఆయన.. కొత్త దారి చూసుకోవాలనే ఆలోచనతో ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం పనితీరుపై తీవ్ర ధిక్కార స్వరం వినిపిస్తున్న జీవన్ రెడ్డి సోమవారం కలెక్టరేట్ వద్ద రైతులతో కలిసి నిరసన లో పాల్గొన్నారు. తద్వారా పార్టీ మార్పుపై క్లారిటీ ఇవ్వకున్నా .. మారడం పక్కా అనే సంకేతాలు ఇచ్చారు జీవన్ రెడ్డి. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి నివాసం వెలుపల ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఫ్లెక్సీలను ఆయన అభిమానులు తొలగించారు. జీవన్ రెడ్డి ఆదేశాలతోనే వారు



ఫ్లెక్సీలను చించేసి.. తొలగించినట్టు సమాచారం. ఇటీవల పరిణామాల నేపథ్యంలో జీవన్ రెడ్డి పయనమెటు? అన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సోమవారం ఉదయం జీవన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. ఆయన లైట్ తీసుకున్నట్టుగా తెలుస్తోంది. నలభై ఏండ్ల కాంగ్రెస్ ప్రయాణానికి మీరిచ్చిన బహుమతి ఇదేనా? ..ఇక కాంగ్రెస్ తో నా ప్రయాణం చాలు అంటూ జీవన్ రెడ్డి బదులిచ్చినట్టు సమాచారం.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు**
**మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ**
**కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు**
**సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి**
**వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు**
**ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం**
**రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు**
**బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి**
**రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్**

విజయవాడ:
రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు

**ముందస్తు బుకింగ్‌తో అధికారుల ఏర్పాట్లు**
**ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా అందుబాటులో సేవలు**

భద్రాచలం:



తెలుగు రాష్ట్రాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి ప్రధానమైనది. 'దక్షిణ అయోధ్య'గా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి రోజున నిర్వహించే ఈ వార్షిక కళ్యాణ వేడుకను కళ్లారా వీక్షించేందుకు దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. రామదాసు కీర్తనలతో మార్మోగే భద్రాద్రి గిరులు, గోదావరి నది తీరాన జరిగే ఈ అద్భుత ఘట్టం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఏడాది మార్చి 19న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2 వరకు వైభవంగా సాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా ఈసారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే భక్తుల కోసం టికెట్ బుకింగ్ , రాలేని భక్తుల కోసం ఇంటికే తలంబ్రాలను పంపే వినూత్న ఏర్పాట్లు కూడా సిద్ధమయ్యాయి. ఈ మహోత్సవంలో అత్యంత ముఖ్యమైన శ్రీ సీతారాముల వార్షిక కళ్యాణం మార్చి 27న జరగనుండగా, మరుసటి రోజు అనగా మార్చి 28న శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఆలయ అధికారులు ప్రత్యేక సెక్టార్లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం భక్తులు భద్రాచలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. వెబ్‌సైట్ హోమ్ పేజీలోని 'శ్రీరామనవమి టికెట్' లింక్‌పై క్లిక్ చేసి, తమకు నచ్చిన కళ్యాణం లేదా పట్టాభిషేకం సెక్టార్‌ను ఎంచుకుని నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ సదుపాయం లేని వారు మార్చి 15 నుంచి భద్రాచలం రామాలయ ప్రధాన కౌంటర్, తానీషా కళ్యాణ మండపం, గోదావరి బ్రిడ్జీ వద్ద ఉన్న దేవస్థానం విచారణ విభాగం లేదా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా నేరుగా టికెట్లు పొందవచ్చు. దూర ప్రాంతాల్లో ఉండి భద్రాచలానికి రాలేని భక్తుల కోసం కూడా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 5,000 లేదా రూ. 1,116 టికెట్లు బుక్ చేసుకుంటే, వారి గోత్ర నామాలతో ఆలయంలో కళ్యాణం నిర్వహిస్తారు. అంతేకాకుండా, స్వామివారి ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇళ్లకే చేర్చేందుకు ÷ుఉ÷ూఖిఅ లాజిస్టిక్స్ విభాగం ప్రత్యేక సేవలను అందిస్తోంది. రూ. 151 చెల్లించి సమీప ఆర్టీసీ కౌంటర్లలో లేదా ఆన్‌లైన్ ద్వారా తలంబ్రాలను బుక్ చేసుకుంటే, ఉత్సవాల అనంతరం వాటిని ఇంటికే డెలివరీ చేస్తారు. ఈ ఏడాది సుమారు 5 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు, 2 లక్షల చిన్న లడ్డూలు , 3 వేలకు పైగా మహా లడ్డూలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చాయి.

## పెట్రోలియం శాఖ సూచనల మేరకు మార్గదర్శకాలు

**ప్రాధాన్యతా రంగాలకు యధావిధిగా గ్యాస్ సరఫరా**
**కోఆర్డినేషన్ కమిటీల ద్వారా సరఫరాపై పర్యవేక్షణ**
**కలెక్టర్లకు లేఖలు రాసిన పౌరసరఫరాల కమిషనర్**

విజయవాడ:
మధ్య ప్రాచ్యంలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితి కారణంగా ఇంధన రవాణాలో అంతరాయాల దృష్ట్యా, భారత ప్రభుత్వం, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ, దేశంలో సహజ వాయువు సరఫరా మరియు పంపిణీని నియంత్రించడానికి, అధీకృత పెట్రోలియం గ్యాస్ ఉత్పత్తి, సరఫరాకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈనెల 9వ తేదీన ఆదేశాలు జారీ చేసిందని ఆ ఆదేశాలను తెలియజేస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ జిల్లా కలెక్టర్లు లేఖ వ్రాశారు. ఈక్రింది రంగాలకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. పరిశ్రమలు, తయారీ మరియు జాతీయ గ్యాస్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయబడిన ఇతర పారిశ్రామిక వినియోగదారులకు తప్పనిసరి చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా జిల్లాల్లో ఎల్‌పిజి సిలిండర్ల లభ్యత మరియు పంపిణీని నిశితంగా పర్యవేక్షించాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లు, విద్యా సంస్థలు మరియు ఇతర ముఖ్యమైన ప్రభుత్వ సేవలు వంటి ప్రాధాన్యత మరియు అత్యవసర రంగాలకు సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.ఏదైనా సరఫరా పరిమితులను తక్షణమే పరిష్కరించడానికి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మరియు జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. దేశీయ వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఎల్‌పిజిని మళ్లింపు, నిల్వ చేయడం లేదా దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రెవెన్యూ, పౌరసరఫరాలు,పోలీస్ శాఖల సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. పంపిణీని పర్యవేక్షించడానికి ప్రతి నిల్వ పాయింట్‌కు ఒక అధికారి, ప్రతి ఎల్‌పిజి ఏజెన్సీకి ఒక అధికారి తో కూడిన ప్రత్యేక అధికారుల బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.త్వరిత ప్రతిస్పందన బృందాలను (క్యూఆర్‌టి) ఏర్పాటు చేయాలని ఏదైనా ఆకస్మిక పరిస్థితులకు ప్రతిస్పందించడానికి డివిజన్‌కు కనీసం ఒకటి ఉండాలని తెలియ జేశారు.అన్ని ఎల్‌పిజి నిల్వ మరియు పంపిణీ పాయింట్ల స్టాక్ స్థితిని ప్రతి ఆరు గంటలకు ఒకసారి నిశిత పరిశీలన చేయాలని స్పష్టం చేశారు.ఎక్కడైనా వంటి గ్యాస్ దేశీయ నుండి వాణిజ్య సంస్థలకు మళ్లింపు జరిగిన సందర్భంలో వెంటనే 6ఎ కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. వంటగ్యాస్ సరఫరాకు సంబంధించి ఎప్పటి కప్పుడు తాజా సమాచారాన్ని స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు పత్రికా ప్రకటనలు జారీ చేయాలని సూచించారు. అదే విధంగా రైతు బజార్లు, స్థానిక మార్కెట్లలో ఇతర వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. భారత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మరియు ఎల్‌పిజి సిలిండర్ల సజావుగా సరఫరాను నిర్వహించాలని కోరారు.సరఫరా అంతరాయం లేదా అసాధారణ కొరతకు సంబంధించిన ఏవైనా సమస్యలను తగిన చర్యల కోసం స్థానిక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఒఎంసిలు) అలాగే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కు తక్షణమే నివేదించాలని కమిషనర్ సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు.

## పారా అథ్లెట్ పోటీల్లో జిల్లా అథ్లెట్ల అద్భుత ప్రదర్శన

వరంగల్:
వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్లు ఏ.లోకేష్, పి.మమత ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మార్చి 11 నుంచి 14 వరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు జరిగాయి. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఏ.లోకేష్ ఎఫ్-46 విభాగం) తన ప్రతిభను చాటుతూ జావెలిన్ త్రో, షాట్‌పుట్ విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని చాటారు. పి.మమత కూడా అసాధారణ ప్రతిభ కనబరిచి షాట్‌పుట్, జావెలిన్‌త్రో విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. వారి విజయంపై క్రీడా అధికారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని వెల్లడించారు.

## ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా 300 హెల్మెట్లను పంపిణీ..

ఏ ఎం న్యూస్, ఓయూ:



రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ. హనుమంతరావు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు విద్యానగర్ ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా 300 హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనుమంత రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కారణంగా ప్రాణనష్టం జరుగుతుందని, హెల్మెట్ వాడకం ద్వారా ఆ ప్రమాదాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఐఎం పార్టీ శ్రీనగర్ కాలనీ శాఖ అధ్యక్షుడు షేక్ జాఫర్..

ఏఎం న్యూస్ / జూబ్లిహిల్స్ :



రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మైనార్టీ సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, సోదరభావం పెంపొందించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ అధ్యక్షులు ఫహీం ఖురేషి, బీసీ జేఏసీ చైర్మన్ వి. చిన్న శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ శ్రీనగర్ కాలనీ(డివిజన్) శాఖ అధ్యక్షుడు షేక్ జాఫర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జాఫర్‌తో పాటు సాయి యాదవ్, కిషోర్ యాదవ్, ఎస్, కె ఇమ్రాన్ (ఎంఐఎం యాక్టివ్ సభ్యుడు), ఎస్ కే ఆర్మాన్, ఇంతియాజ్ ఖాన్, ఎస్,కే సల్మాన్, ఎస్,కే కలీం,ఎస్.కె. షరీఫ్ పాల్గొన్నారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇఫ్తార్ విందులో ఉపవాసం ముగించిన తరువాత రుచికరమైన ఖర్జూరాన్ని ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌కి తినిపించారు షేక్ జాఫర్.

## మీడియాతో చిట్‌చాట్‌లు వద్దు.. సభ్యులంతా సభకు రావాల్సిందే: రేవంత్‌రెడ్డి

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా? అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు.

## కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ సర్కార్ చోద్యం చూస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఆంధ్రాకు దాసోహమై తెలంగాణను చంద్రబాబుకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. గోదావరి, బనకచర్లపై ఢిల్లీ మీటింగ్ మినిట్స్ వచ్చి నెల దాటినా అందులో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మొద్దు నిద్ర వీడి నీటి హక్కులను కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేఖల డ్రామాలు కట్టిపెట్టాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం పోలవరం -- నల్లమలసాగర్ ప్రాజెక్టు కట్టి తీరుతామని ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో పేర్కొంటే, దీనికి దీటుగా సమాధానం చెప్పాల్సిన తెలంగాణ ప్రభుత్వం కనీసం పోలవరం -- నల్లమలసాగర్‌ను అడ్డుకుంటాం, కృష్ణా - గోదావరిలో చుక్క నీరు కూడా వదులుకోమని తెలంగాణ గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చెప్పలేదని నిలదీశారు.

## మొజ్తబా ఆచూకీ చెబితే.. 10మిలియన్ డాలర్లు

**రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా**

వాషింగ్టన్:
ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

# ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న శ్రీనగర్ కాలనీ మైనారిటీ నాయకులు





ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
మసీదులలో, ఇళ్లలో, ప్రత్యేక ప్రాంతాలలో పేద,ధనిక తేడా లేకుండా అందరూ కలిసి ఇఫ్తార్ చేసుకోవడం వలన సోదర భావం పెంపొందుతుంది. అటువంటి సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో యూసఫ్ గూడా డివిజన్ చెక్ పోస్ట్ లో ఉన్న వల్లల మైదానంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ శ్రీనగర్ కాలనీ మైనారిటీ నాయకులు. ఈ సందర్భంగా వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు( శ్రీనగర్ కాలనీ కి సంబంధించిన) సయ్యద్ జావేద్ హుస్సేన్, మొహమ్మద్ నసీర్, సయ్యద్ ముక్రం హుస్సేన్, సయ్యద్ యాసిర్ అలీ, సమీర్ అహ్మద్, షేక్ అహ్మద్, షేక్ నజీబ్, సయ్యద్ తాహెర్ హుస్సేన్ పాల్గొన్నారు. వారందరూ ఒక్కతాటిగా కలిసి వెళ్లి వి.నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. వారందరూ ఇఫ్తార్ పార్టీలో పాల్గొని నవీన్ యాదవ్ కి పండు తినిపించారు. వీరందరికీ నవీన్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ తండ్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మనసున్న మనిషి వి. చిన్న శ్రీశైలం యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

### ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఏర్పాటు చేసిన

## ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న దాయం శేఖర్..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



రంజాన్ మాసంలో ఇఫ్తార్ ఉపవాస దీక్షను విరమించే పవిత్ర సమయం, సూర్యాస్తమయం తర్వాత ఖర్జూరంతో ఉపవాసం విరమించడం, దైవచింతనతో కూడిన కృతజ్ఞతా భావం భావం ఇఫ్తార్ ప్రత్యేకతలు, ఇది ఐక్యతకు ఆధ్యాత్మికతకు ప్రతీక. అటువంటి దైవచింతనతో కూడిన ఇఫ్తార్ ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ సోమవారం యూసఫ్ గూడా డివిజన్ చెక్పోస్ట్ లోని వల్లాల గ్రౌండ్స్‌లో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొని ఉపవాస దీక్షను విడిచి పండ్లు తినిపించుకొని ఒకరినొకరు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఇఫ్తార్ పార్టీలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్న అని పిలిస్తే నేనున్నా అని పలికే దాయం శేఖర్ పాల్గొని వి.నవీన్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఇఫ్తార్ పార్టీలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ తండ్రి వి. చిన్న శ్రీశైలం యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు దాయం శేఖర్. ఈ కార్యక్రమంలో దాయం శేఖర్ వెంట షైక్ పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లడ్డు తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేను అభిమానించే నాయకుడు

## ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్: న్యాయవాది మీర్జా మసూద్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



సాధారణంగా సినిమాల్లో, నాటక రంగంలో, క్రీడా విభాగంలో, రాజకీయాల్లో, వివిధ రంగాలలో రాణిస్తున్న వారి పైన అభిమానులు ఉంటారు. అటువంటి కోవలోనే సోషల్ వర్కర్ గా పేరుందిన, గతంలో నవనిర్మాణ ఫౌండేషన్ స్థాపించి అందరి మన్ననలు పొందిన, ప్రస్తుత రాజకీయాల్లో తనదంటూ ఒక ముద్ర వేసుకొని కాంగ్రెస్ పార్టీ నుండి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిచిన వి. నవీన్ యాదవ్ గురించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్పేట్ డివిజన్ సమతా కాలనీ న్యాయవాది మిర్జా మసూద్ తన మాటల్లో ఏమన్నారంటే నవీన్ యాదవ్ చేసిన సేవలను తాను తెలుసుకున్నానని, 2014 నుండి వి.నవీన్ యాదవ్ పడుతున్న కష్టం, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు ప్రతిఫలంగా ప్రస్తుతం ఎమ్మెల్యే పదవి దక్కిందని, అటువంటి ఉన్నత శిఖరాలకు చేరిన వి.నవీన్ యాదవ్ నా అభిమాన నాయకుడని అన్నారు. చిన్నతనంలోనే సేవాపరుడిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగిన వి.నవీన్ యాదవ్ నా హీరో అని అంటున్నారు న్యాయవాది మిర్జా మసూద్. గత ఎన్నికలో(2025) మా ఇంటి నుండి మొత్తం ఓట్లు(16) వి.నవీన్ యాదవ్ కి వేసి నవీన్ యాదవ్ విజయంలో తన వంతు పాత్ర పోషించారని ఘంటా పదంగా తెలిపారు. రాబోయే రంజాన్ శుభాకాంక్షలు ముందుగానే ఎ.ఎం. న్యూస్ మీడియా ద్వారా వి.నవీన్ యాదవ్ కి తెలుపుతున్నానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో వి. నవీన్ యాదవ్ కి మంత్రి పదవి దక్కాలని, అది నా కోరిక అని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు దాయం శేఖర్ షేక్పేట్ డివిజన్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ పార్టీలో నా హీరో వి. నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు.

## ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న సత్యనారాయణ యాదవ్, చిన్న శీను

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



రంజాన్ నెలలో ఇఫ్తార్ విందులు మతపరమైన ఆచారంగా కాకుండా సామాజిక అనుబంధాలను బలపరిచే వేడుకగా పరిగణించబడతాయి. అటువంటి వేడుక అయినా ఇఫ్తార్ పార్టీని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ యూసఫ్ గూడా డివిజన్ చెక్ పోస్ట్ వద్ద ఉన్న వారి వల్లాల గ్రౌండ్స్ లో ముస్లిం మైనారిటీ పెద్దలు, యువకులు, అభి మానుల మధ్య సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఇఫ్తార్ పార్టీలో వి.నవీన్ యాదవ్‌కు సన్నిహితులుగా ఉన్న సత్యనారాయణ యాదవ్, చిన్న శీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వర్మ పాల్గొన్నారు.

### రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను

## వెంటనే విడుదల చేయాలి..:ఏబీవీపీ

ఏ ఎం న్యూస్, ఓయూ:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు గెలుశేఖర్, కార్యదర్శి మోక్షిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించలని డిమాండ్ చేశారూ. రాష్ట్రం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు అయినప్పటికి విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా పెండింగ్‌లో ఉన్న 9000 కోట్ల స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్న తీరు వెంటనే మార్చుకోని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రవేశపెట్టినటువంటి విద్యావిధానం విద్యావ్యవస్థ ను బ్రస్టు పాటించే విధంగా ఉన్నందున ఈ యొక్క విద్యామిషన్ ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఈ ప్రభుత్వ ఎంఎల్ఏ లని మినిస్టర్స్ ని ఎక్కడిక్కడ ఆదుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వీతేజ, స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలు రాజు,విద్యానగర్ విభాగ్ కన్వీనర్ హరి ప్రసాద్, సిటీ జాయింట్ సెక్రెటరీ దినేష్, విజయ్ సింగ్, శివ, పూర్ణ, వంశీ పాల్గొన్నారు.

### కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో

## బాలాజీ నగర్ డివిజన్ ఘననీయంగా అభివృద్ధి

### బాలాజీ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లి నియోజకవర్గంలో పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఘననీయంగా అభివృద్ధి చెందిందని, స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తూ వస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభా కర్ గౌడ్ పేర్కొన్నారు. బాలాజీ నగర్ డివిజన్లో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్ మాట్లాడారు. కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు చొరవతో నియోజకవర్గంలోని పలు డివిజన్లు ఘననీయంగా అభివృద్ధిని సాధించాలని చెప్పారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి మూడుసార్లు ఎమ్మెల్యేగా కృష్ణారావు పని చేసిన హయాంలో జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలాజీ నగర్ డివిజన్లో గతంలో పలు సమస్యలు ఉండగా ఎమ్మెల్యే చొరవతో విడతలవారీగా అభివృద్ధిని సాధించాయని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోని అధికార పార్టీపై ప్రజలంతా పూర్తిగా వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఇక్కడి డివిజన్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు స్థానికంగా రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీరు వంటి మౌలిక సదుపాయలతో పాటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. బాలాజీ నగర్ డివిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు.

## వాహన దొంగలను అరెస్ట్ చేసిన ఓయూ పోలీసులు

ఏ ఎం న్యూస్, ఓయూ:



ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పోలీసులు ద్విచక్ర వాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఫిర్యాదుదారు చిరుమల్ల రాజ్ కుమార్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన ద్విచక్ర వాహనం దొంగిలించబడినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా అరోల్ల భరత్ (24), దామెర కార్తిక్ (22) అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు అరోల్ల భరత్ సిద్ధిపేటకు చెందినవాడు కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లోని తార్నాక ప్రాంతంలో నివసిస్తూ ఒక ప్రైవేట్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మరో నిందితుడు దామెర కార్తిక్ నాచారం ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు తెలిపారు. నిందితులు చెడు అలవాట్లకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇళ్ల ముందు, షాపుల ముందు లేదా రోడ్డు పక్కన పార్క్ చేసిన ద్విచక్ర వాహనాల తాళాలు విరగగొట్టి దొంగతనాలకు పాల్పడేవారని వెల్లడించారు. ఈ క్రమంలో వారు హీరో గ్లామర్, హోండా ఆక్టివా, హోండా డియో వంటి మూడు వాహనాలను దొంగిలించినట్లు గుర్తించారు. పోలీసులు నిందితుల వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు

## వెంటనే అమలు చేయాలి : బీజేపీ పోరుబాట

ఏ ఎం న్యూస్, ఓయూ:



బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఉమ్మడి నాచారం, ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన" పేరుతో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ST మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ (దిశా సభ్యులు) మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గొప్ప గొప్ప హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రజల తరపున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కింది హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు: ఆసరా, వితంతు పెన్షన్‌ను 4000కు పెంచాలి. వికలాంగుల పెన్షన్‌ను 6000కు పెంచాలి నిరుద్యోగ భృతి 4000 ఇవ్వాలి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇవ్వాలి. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి. విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలి. కల్యాణ లక్ష్మి 1 లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి. రైతు భరోసా, ఇతర ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త నాచారం,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, శైలేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, కాటిపల్లి రవీందర్ రెడ్డి, contested కార్పొరేటర్ అనిత పద్మారెడ్డి, గోపాల్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రకాశ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, నవీన్ గౌడ్, నవీన్ రెడ్డి, దయా గౌడ్, మంజుల వాణి,వరలక్ష్మి,బాలు పాల్గొన్నారు.



### పవిత్రమైన రంజాన్ పండుగను

## శాంతియుతంగా జరుపుకోవాలి..: బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని దీన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయమని టిపిసిసి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంజాన్ కిట్లను ఆయన ముస్లింలకు అంద జేశారు. ఈ సందర్భంగా వారికి రమేష్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుడు ఖలీల్ ఏర్పాటుచేసిన బియ్యం పప్పులు వంటి ఆహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఖలీల్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ బాకీ, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## షంషీగూడలోని ఎల్లమ్మ బండలో దవాత్- ఏ - ఇఫ్తార్ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దట్టైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివి రియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖసంతోషాలను అందించాలని అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం, సంస్కారం అలవడుతుందని, మతసామరస్యానికి ప్రతీక, అందరూ కల్సి ఉండాలని, ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినదని, ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### అల్లుని కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ సమాఖ్య లీడర్స్

## బృందం ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



శేర్లింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో పీజేఆర్ నగర్ సమాఖ్య లీడర్స్ బృందం సమావేశమై ఉమెన్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై మహిళా సోదరిమనులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ సురేష్, సీవో లు ముస్తఫా, సుజాత, సౌందర్య, మంజుల, సురేఖ, అనిత, ఫర్జనా తదితరులు పాల్గొన్నారు.

### ఆల్విన్ కాలనీ డివిజన్లో

## బిజెపి నేత అల్లూరి రామరాజు పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు అల్లూరి రామరాజుని శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి రామరాజు ఎన్నో సంవత్సరాలుగా బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న నిబద్ధత గల నాయకుడని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సేవలో ముందుండి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు కలగాలని వడ్డేపల్లి ఆకాంక్షించారు.

## లాలాపేట్‌లోని లక్ష్మీ నగర్ అక్రమ నిర్మాణాలు

ఏ ఎం న్యూస్ ఓయూ:



అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని... నిబంధనలకు మించి నిర్మాణం చేపడుతూ నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తామని అధికారులు చెప్పే మాటకు ఏమాత్రం పోతనలేకుండా పోతుంది... లాలాపేట్ లోని లక్ష్మీ నగర్ సాయి బాబా గుడి వద్ద ఓ నిర్మాణం నిబంధనలు మించి అంతస్థులు నిర్మించిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెళ్ళువెతుతున్నాయి. కారు కూడా వెళ్లలేని మార్గంలో 5 అంతస్థుల అపార్ట్మెంట్ నిర్మించడమే కాకుండా దానిపై మరో అంతస్తు నిర్మాణానికి బిల్డర్ స్లాబ్ కూడా వేశాడు.. నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులు నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకపోకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.